మూత్రపిండాన్ని అమ్మి భార్యకు అరచేతిలో వైకుంఠంచూపిన ఆ భర్త చివరికేం చేశాడు?

గురజాడ శోభా పేరిందేవి కథ

# అమ్మకానికో (మూత్ర)పిండం

బాగా రాత్రైంది.

వీధి వీధంతా గురకలెడ్తోంది.

ఐలమ్మకి చిన్నచిన్న కునికిపాట్లు వస్తున్నాయి కానీ గాఢనిద్రరావడంలేదు.

రాత్రి అర్ధభాగం పూర్తవుతోంది అంటే భర్త వస్తాడు అన్నమాట.

అతగాడు పెళ్ళాం దగ్గరికి రెండుసార్లే వస్తాడు రోజూ.

మొదట సాయంత్రం వస్తాడు తాగేందుకు డబ్బు ఏమైనా ఉందేమో చూడ్డానికి. అది ఉందని పసిగడ్తే ఆమెని చావబాదైనా తీసుకుపోతాడు.

రెండోసారి ఇదిగో ఇలాగే అర్ధరాత్రి మస్తుగా తాగేసి వస్తాడు.

సాయంత్రం తను హూనం చేసిన ఒంటినే ఇంకోరకంగా హూనంచేసి గురకలెడ్తాడు.

తను కూలీ చేసిన డబ్బుల్తోనైనా పిల్లలకి కడుపునింపలేని అశక్తక ఆమెది.

* * *

‘‘ఐలా ఓ ఐలా’’

ఉలికిపడి కళ్ళు విప్పింది ఐలమ్మ.

‘‘రారా ఒల్లంతా సలసలకాగిపోతుంది. జర సల్లంగ సేసిపెట్టు’’.

‘‘ఆకలైతలేదా?’’

‘‘గదే కదే నే సెప్పేద్ది— మస్తుగ ఆకలైతుంది. నిన్ను నలిపినలిపి కొరికేసేటంత ఆకలి జర్దిరా’’.

ఐలమ్మని చుట్టేశాడు పోచయ్య.

ఒళ్ళంతా తడిమేసాడు.

తడుముతూనే ముద్దులతో, నింపేసాడు.



''ఒక్కమాట సెప్పనిస్తావాయ్యా ఏక్ మినట్'' పోచయ్య చెయ్యి పని చేస్తానేడుంది

''ఇగో ఐలా నీకు నేన్సెప్పేడ్డి మందుగాల ఇను. మగాడికీమాట సెప్పాలె ఆమాటసెప్పాలె కానీ సెప్పనికైతలేదు. ఆయన ఇంటలేదు. ఇననికే పురుషలే ఉంటలేదని మీ ఆడోల్లంతా పరేసానైతర్గాని మేము మీ తాన్కి రాకుంట పోయేడ్డి మీవల్లనే ఎర్కైందా?''

''అట్లెట్లనయ్యా?''

''అవ్‌మల్ల! ఎప్పుడన్న ఇట్లోస్తే గట్లాంటి సోదే షురూసేస్తరు. గది విన్నంక ఒంటి వేడింకా ఉంటదా?''

''మరి సెప్పకుంటెట్లనయ్యా! పోరోల్లిద్దరు సూస్తా సూస్తా పెద్ద గైతున్రుకదా! వాల్లనైనా మంచిగ సద్వీపియ్యాలె! లేకుంటె నీలెక్క మొగోడూ నాలెక్క ఆడోల ఐతరు'

''ఇస్ ఇంక నోర్ ముయ్యాలెమల్ల. ముయ్యవా గట్లైతే నేనే మూసేస్తా! నీయవ్వ! గీదినం మందు మంచిగ పల్లేదే పైసల్లేక పోయినయ్ కదా! జరంతే మందేస్తే గదోరకం గుంటదిగా బాధా తీర్చాల్సింది నువ్వే గదా''.

ఐలమ్మకి మాట్లాడే సందింక దొరకలేదు.

పోచయ్యకి కోరిక తీరగానే కమ్మటి నిద్ర పట్టేసింది.

ఆలోచిస్తూ ఆలోచిస్తూ అసహనంగా పక్కమీద పొర్లుతూ, పొర్లుతూనే నిద్రలో కెప్పటికో జారుకుంది.

* * *

''ఐలా ఓ ఐలా''

''ఏందాయ్య గంత హుషారున్నవూ?'' ఆశ్చర్యంగా అడిగింది ఐలమ్మ.

''గుడ్సెలోనికి రా''

ఉత్సాహంగా భర్తని అనుసరించింది. అతను తన ప్యాంట్ జేబులోంచి ఓ కవర్ తీసి ఆమెకి చూపించాడు.

దాన్నిండా నోట్లు.

పచ్చపచ్చగా వెచ్చవెచ్చగా ఉన్న నోట్లు. అన్ని నోట్లని ఒక్క దగ్గరగా చూడడం ఆమె జీవితంలో అదే ప్రథమం!

'ఎంత మంచిగున్నయ్' అనుకుందో క్షణం. ఇంకో క్షణానికే వాస్తవానికి వచ్చేసి అడిగింది.

''యాడికెల్లి తెచ్చినవయ్యా గిన్నన్ని పైసల్? ఎవరిలైన్లా దోచుకోనొచ్చినవా గదొక్కటే తక్కువ నీకు''

''గట్లేం సెయ్యలేదే!''

''మల్లెట్లోచ్చినై?''

''సెప్పినా నీకు సమజైతదా అని!''

''మంచిగ సమజైతది''

''అయితే ఇను. నా కిడ్నీ అమ్మేసొచ్చినా!''

''కిడినీ! గదేంది?''

''మూత్రపిండం! మనందరికీ రెండుంటయట్లాసుంటవి. కొంతమంది కొకటి ఖరాబై రెండోది వీకైతదంట! అట్లాసుంటోల్లు ఓ మూత్రపిండం కావాలని అడ్గుతుంటరు. దొరకంగనే పైసల్తో కొంటారంట. గట్లాంటి బేరం నాకు సిమ్మాద్రి కుదిర్చిండు''.

భర్త మాట మీద ఐలమ్మకి ఇప్పటికి నమ్మకం కుదిరింది.

''కాదయ్యా మరి నీ మూత్రపిండం నువ్విచ్చేస్తే నీకు పరేషానే ముండదా?''

తల అడ్డంగా ఊపాడు పోచయ్య.

''మరి శానా మందికి ఒక్కటే ఉంటే కష్టం గుందని గిప్పుడే చెప్పినవ్ కదా!''

''గదంతా గొప్పోల్ల సంగతే! రోగాలూ

ఆల్లకే ఉంటై గవి పోగొట్టుకునేటందుకు పైసలూ వాల్లకే ఉంటై''.

''గివన్నీ ఎంత పైసలయ్యా!''

''పాతికవేలు'' గర్వంగా అన్నాడు పోచయ్య.

అంత డబ్బుని సంపాదించిన భర్తని చూసి గర్వంగా అనిపించింది ఐలమ్మకి.

గబుక్కున అతని దగ్గరికెళ్ళి నిలబడింది

''ఏందే?''

తల అడ్డంగా ఊపి నవ్వింది.

''చెప్పు''

''గిన్నన్ని పైసల్తీస్కొచ్చిన నువ్వు నాకల్ల కెంత ముద్దొస్తున్నావో నీకెర్కేనా''

''మల్ల ముద్దు జెయ్యరాదే?''

ఐలమ్మ చటుక్కున అతనికి దగ్గరగా బాగా దగ్గరగా నడిచింది.

అతని రెండు పాదాలమీద తన పాదాలు ఉంచి నిలబడింది. అతని భుజాలు పట్టుకుని ఒంచింది.

ఒంగిన అతని ముఖాన్నంతా ఆమె పెదవులు ముద్దుల ముద్రలు వేసాయి.

కొద్దిసేపు ఇద్దరూ మాటలని వృధాగా భావించారు.


ఆ తర్వాత అడిగింది ఐలమ్మ ''గీ పైసల్తోటి ఏం సేద్దామయ్యా?'' అని !

''ఒక టీవీ కొందాం ఐలా. ఇంట్లనే గూసోని సిన్మాల్సూడొచ్చు. మిగతా పైసల్తో చిన్న దుకాణం పెట్టుకుందం. ఏం దుకానం పెడ్దాం? మిరపకాయ బజ్జీలసుంటివా? లేకుంటే టీ దుకానమా?''

''నాకంటె గన్నీ నీకే మంచిగతెల్సు గదయ్యా! గేదన్న ఫర్వలేగానీ జర తాగుడు జోలికి మాత్రం పోకుంటుంటే గదే సంతోసం!''

''గిప్పుడు తాగుడెందుకే! పైసల్లేని బాధ పోగొట్టటానికి తాగేటోన్ని ఇప్పుడు మంచిగ ఖుషీ సేస్కుంట!''

ఐలమ్మ హాయిగా నవ్వింది.



ఆరోజే ఇంటికి ముచ్చటైన టీవీ వచ్చిం ది.

పిల్లలకీ, భార్యాభర్తలకీ కొత్త బట్టలూ వచ్చాయి. మంచి మంచి మిఠాయిలూ వచ్చాయి.

పిల్లల ఆనందానికి పగ్గాలే లేవు.

ఐలమ్మ పిల్లల గురించి కలలు కంటూ నిద్రపోయిందా రాత్రి. తాము పెట్టిన దుకానంలో లాభాలొచ్చి పిల్లలు మంచి స్కూళ్ళల్లో చేరారుట. అన్ని సబ్జెక్టుల్లోనూ వాళ్ళే ఫస్టుట. తెల్లవారురఝామున వచ్చిన కలకనక తప్పక నిజమై తీర్తుందని దృఢంగా అనుకుంది. మెలుకువ రాగానే!

ఓ నాల్రోజులుయును ఉత్సాహంగా గడి చాయి.

పోచయ్య మందు మళ్ళీ కొట్టడం మొదలెట్టాడు.

"గదేందయ్యా?" అనడిగితే దుకానం పనివిూద తిరగేడ్డి శానా కష్టంగుందే ఐలా! జర మందు పడకుంటె సెయ్యలేకపోతున్న. ఐన ముందట్లాగ నిన్ను తంతున్నానా? పోరోల్లరత్తం కల్లజూస్తున్నానా? లేదులే! గం దుకే ఊకో!"

ఊరుకుంది ఐలమ్మ.

నెలైంది రెండు నెలలు దాటడమూ జరిగింది కానీ దుకానం మొదలే కాలేదు.

ఐలమ్మ కూలీ పనికి పోవడం మానేసిం ది కనక ఇంట్లో ఏం తోచక విస్తళ్ళు కుట్టసాగింది.

ఆరోజు సాయంత్రం పోచయ్య గబగబా ఇంటికి వచ్చాడు.

పిల్లలిద్దరు ఆరు గంటల ప్రోగ్రామ్లేథో టీవీలో చూస్తూ కూర్చున్నారు.

"పొద్దుగాల సేసిన గుడ్డుకూర ఉంది. అన్నంలో తింటవా? ఇంకా వంట షురూకా లేగదా!"

"లేలే నే జల్ది పోయేద్దుంది".

"దుకానం పెట్టనికన్నీ తయారైనయా ?"

"... ... ..."

"యాడ పెద్దమయ్యా? గుడ్సె కాడ్నా లేకుంటే బిజీ రోడ్డు కాడ్నా? గక్కడ్నే మంచి గుంటది. ఈడేముంది? గంతా మనసుంట్లోల్లేనాయె!"

"... ... ..."

"ఏమయ్యా ఖామోషున్నవూ?"

"ఏం లేదేహే! పోరోల్లు సూస్తు నుగదా ని ఆలోసిస్తన్న!"

"ఏమంటున్నవో నాకేవిూ సమఝైతలే దు!"

"టీవీ కొన్న దుకానుకాడికే దాన్ని తీస్కపోవాలె!"

"ఎందుకనయ్యా మంచిగుందికదా! ఇం త జల్దీ ఖరాబేమైతది?"

"గందుకోసం కాదే!"

"మరి?"

"అమ్మనికి?"

"అమ్మనికా?"

"అవ్!"

"గదేందయ్యా?"

"పోనీ నీ తానేమన్న పైసలుంటెయ్యి. అమ్మకుండనే పోతా! మరీ బుడ్డబుడ్డ పైసల్ కూడి ఇవ్వద్దు. గది సరిపోదు".

"అంటే... నువ్ మందుకొట్టనికే అడ్గు

తున్నవ్ లే!''

''అవ్!''

''దుకానం పెట్టేద్దేమాయె!''

''దుకానం మూసేస్రిననుకోరాదే!''

''గల్లెట్లనొక్కవాలె?''

''మల్లగా పైసలన్నీ ఖర్చైపోయినయ్ గదా!
''

తృళ్ళిపడింది ఐలమ్మ.

''పూరా పైసల్ ఖర్చైనాయిరా? గదీ గింతజల్దీ?''

''పూరా పూరా గంటూ గట్లోర్లు తావేమే? టీవీ కొన్లేదా? బట్టల్ తియ్యలేదా ? మిఠాయిలు పెట్టిపియ్యలేదా?

'గవైనంకొచ్చిన పైసలేం చేసినవయ్యా?
''

''తాగేసిన్నే! మంచి మందులు! పెద్దోల్లుకొట్టే కాస్టిలీ మందులు అన్న చికెన్ తింటా ఉంటే ఏం మజాగుంటదో నీకేమెరుకే?''

''గవైల్లతే గన్ని పైసలూ అట్లనే చేసినవా?''

''అవ్!''

''వామ్మో! కొంపముంచేసుందురోయ్! సచ్చినోడు. తాగితాగి సంపుకుతింటుండు దేముడోయ్!'' గట్టిగా ఏడవసాగింది గుండెలు బాదుకుంటూ ఐలమ్మ.

ఆమె ఏడుస్తూ ఉండగానే అతను టీవీ స్విచ్ తీసేసి ప్లగ్ లాగేసి టీవీ తీసుకెళ్ళద్దని ఏడుస్తున్న పిల్లల్ని కాళ్ళతో నెట్టేసి టీవీని తీసుకువెళ్ళి ఆపి ఉంచిన రిక్షాలో పెట్టి తనూ కూర్చున్నాడు.

రిక్షా వెళ్ళిపోయింది. ఐలమ్మకి ప్రతిఘటించే శక్తి కూడా లేకపోయింది అంత డబ్బుని భర్త తాగేసాడన్న షాకుతో! ఆ డబ్బు కూడా ఏ లాట్రీద్వారానో వచ్చినది కాదాయె! మూత్రపిండాన్ని అమ్మి మరీ సంపాదించిన బాపతు! అంత అలాంటి డబ్బును కూడా సునాయాసంగా ఖర్చుపెట్టేయించగల అతని వ్యసనం గురించి ఆలోచిస్తూ కూర్చుండిపోయింది.

* * *

కొన్నాళ్ళు గడిచాయి.

టీవీ తాలూకు పైకం ఉండడంవల్ల



## ఖర్చు

''లలితా ఈ రోజుకి అయిపోయింది గానీ ఇంకెప్పుడూ ఇలా నీ తమ్ముడుని వెంటేసుకురాకు. నా జేబులన్నీ ఖాళీ అయిపోతున్నాయి'' అన్నాడు రవి విచారంగా.

''నాకోసం ఆ మాత్రం ఖర్చుపెట్టలేనివాడివి రేప్పొద్దున మా అక్కనేం పోషిస్తావ్?'' నిలదీసింది బుజ్జి.

—అగస్త్య పగడ రత్నమాయ (కేశనపల్లి)

పోచయ్య వేధింపు కానీ, ముగ్గుర్నీ చావబాద డం కానీ లేదు. ఏ అర్ధరాత్రికో ఇల్లుచేరి పడుకుంటాడంతే!

టీవీ తీసుకువెళ్తున్న భర్తతో తను ప్రతిఘటించి ఉండవలసింది అనిపించసాగిం ది ఐలమ్మకి. అలాచేసి ఉంటే కనీసం అది అమ్మిన డబ్బుతోనైనా ఏ చిన్న బడ్డీయో పెట్టుకునేవారు.

అంతలోనే ఆమెకి మళ్ళీ మరో సంగతీ అనిపించసాగింది. పూర్తిగా తెగించిన భర్త తన తల నరికైనా సరే దాన్ని పట్టుకుపోయే వాడేనని!

ఏదైనా వ్యసనం కాకూడదు. మనిషికి వ్యసనం కనక అయితే దానికి అతను బానిసైపోతాడు. దానికోసం దేన్ని త్యాగం చెయ్యడానికైనా సిద్ధపడ్తాడు.

ఐలమ్మ మళ్ళీ కూలీపనికి వెళ్తోంది.

ఇప్పుడామెకి తీయటి కలలేకాదు పీడకల లూ రావు అవును! ఆమె కంటికి కునుకే కరువైపోయింది. ఈ రకమైన భర్తతో జీవితాన్ని ఎలా గడపాలో ఆమెకి అర్థంకావడం లేదు. పిల్లలిద్దరూ చదువుకోవాలన్న ఆమె కనీస కోరిక కూడా తీరేలాగ లేదు అతని ప్రవర్తన చూస్తే. ఇంకో నాలుగేళ్ళుపోతే ఇద్దర్నీ కూలీపనికి పంపేలాగున్నాడు. అంతే కాదు. ఆ డబ్బును కూడా దయాదాక్షిణ్యం లేకుండానే లాక్కుని తాగేయడం జరిగి తీర్తుంది.

ఈ రకమైన ఆలోచనలు ఆమెని నిద్రకి దూరం చేస్తున్నాయి. మనశ్శాంతిని మింగే స్తున్నాయి.

* * *

ఆరోజు కొద్ది మందే పుచ్చుకుని ముసి ముసిగా నవ్వుతూ వచ్చాడు పోచయ్య. పెళ్ళాం పిల్లలకి మిఠాయిలు తెచ్చాడు.

పిల్లల్ని ముద్దుచేసాడు. పెళ్ళాంతో కా స్సేపు మంచి మంచి కబుర్లు చెప్పాడు. ఆ తర్వాత ఆమెని ముద్దు చేయసాగాడు. ఇంకాస్సేపటికి ఐలమ్మ ఇష్టాయిష్టాల ప్రమే యంలేకుండానే ఆమె శరీరాన్ని స్వాధీనం చేసుకున్నాడు. ఐలమ్మ మనసులో అతను చెప్పిన మాటలు ఇంకా మ్రోగుతున్నట్లే ఉన్నాయి ఆ విషయం తల్చుకుంటున్న కొద్దీ ఆమె గుండెలు గుభిల్లుమనసాగాయి: ఆమె ఎంతో వారించింది అయినా అతను వినలేదు తను అనుకున్నది సాధించడమే తప్ప భార్య మాటలు వినడం ఏమాత్రం అలవాటులేని సగటు భారతీయులకి వారసుడతను!

మర్నాడు ప్రొద్దున్నే భర్త చెప్పినట్లుగా స్నానం చేసి తయారైంది ఐలమ్మ. ఏమీ గొడవ చెయ్యకుండా వస్తున్నందుకు సంతో షించాడు పోచయ్య.

పిల్లలిద్దరికీ అన్నాలు పెట్టి వాళ్ళనీ తయారుచేసింది.

''ఆళ్ళెందుకాడికి?''

''ఇంటికాడ కూసోనేం సేస్తారయ్యా? రానీయరాదూ?''

పోచయ్య కాదనలేదు.

ముగ్గురూ ఆసుపత్రికెళ్ళారు.

డాక్టర్ ఐలమ్మని టెస్ట్‌చేసాడు. కిడ్నీని తీసే పనిని మర్నాటికి వాయిదావేసాడు. ఆరోజు ఏదో అర్జంట్ పని తగిలింది అన్నాడు. రేపు తప్పకుండా రండి అని మరీమరీ చెప్పాడు. ''అడ్వాన్స్‌గా ఇది

ముందు ఉంచుకోండి'' అని ఓ ఇరవై నోటుని అందించాడు.

టక్కున అందుకుంది ఐలమ్మ. బయటకి నడిచింది.

''నాకియ్యరాదే'' అంటూనే లాక్కున్నాడు పోచయ్య!

ఐలమ్మ భర్తని క్షణంపాటు చూస్తూండిపోయింది. ఆటోని పిల్చింది.

''ఆటోకి పైసలెందుకు పాడుసేత్తవే? నడిసిపోదాం'' ఆమె జవాబివ్వలేదు.

ఆటోవచ్చింది.

పిల్లలిద్దర్నీ ఎక్కించింది చేతి సంచీని పెట్టింది. తను కూడా కూర్చుని భర్తతో చెప్పింది.

''గీదినంసంది నీకూ నాకూ సంబంధం తెగిపోయింది. తాగుడుకోసం ఎంత పనైనా సేసేటందుకు తయారుగుంటవ్ నువ్వు. అందుకోసమే నా మూత్రపిండం అమ్మనికి తయారైనవ్. ఆ పైసల్ భీ తాగుడుకే పెడ్తవ్! ఇంకా ఈలుంటే మా గుండెకాయల్నీ కల్లనీ అమ్ముకుని తాగుతావ్. మా రత్తమాంసాల్ భీ అమ్మేత్తావ్!

అట్ల ఇంక జరుగనివ్వకుంటుండేందుకే నే పోతున్నా రేపీనకీపైసలిస్తవో నీదింకేదన్న అమ్ముకోని తాగుతవో నీ ఇష్టం! నీకింక ఎప్పటికీ కన్పియ్యనంత దూరంకెల్లిపోతన్నాం!''

గబుక్కున భార్యని ఆటోలోంచి లాగాడు చెంప ఛెళ్ళుపనిపించాడు.

''ఏం బిర్లుతున్నవో ఎర్కనా! తన్నులు తిని శానా దినాలైనట్లుంది తిన్పిస్తా!''

తిరస్కారంగా భర్తవైపు చూసిందామె!

''కూలీ పైసల్తో ముగ్గురెట్లుంటరే?''

''ఇప్పుడకట్లే కదా ఉంటున్నది?''

చెయ్యెత్తాడు సిమ్హాద్రి అది దించింది పోచమ్మ.

''సూటిగా అతన్నే చూస్తూ అంది దూరంగా ఎల్బదు లేకుంటే ఆడున్న పోలీసోనికి పట్టిపిస్తా నా మూత్రపిండం అమ్ముతున్నవని సెప్తే జైల్లోకి నెడ్తరు''.

''లంజముండ! ఎంత పొగరైనవే!'' ఒల్లమ్ముకుని బతకనికిపోతున్నట్లుంది!''

ఐలమ్మ ఆటో ఎక్కింది అతని బూతులు ఇంకా వినిపిస్తూనే ఉన్నాయా వీధి



# వింత ఆచారం

అండమాన్ నికోబార్ దీవులలో నివసించే ఆదివాసుల్లో ఓ విచిత్రమైన ఆచారం ఇప్పటికీ ఉంది. ఒక కుటుంబంలో ఎవరయినా చనిపోతే పాతి పెట్టిన ఆ శవం తాలూకు పుర్రెను శవంనుండి వేరుచేసి తెచ్చుకొని ఇంట్లో అట్టిపెట్టుకుంటారు. ఇలా చేస్తే దుష్టశక్తులు, భూత ప్రేత పిశాచాలు తమను పీడించకుండా ఉంటాయని వీరి నమ్మకం.

—ఎస్.రమేశ్ చక్రవర్తి

తిరిగేదాకా!


ఐలమ్మ నిశ్చింతగా వెనక్కి జార్లబడింది ఆమెకి సంతోషంగా లేదు శాంతిగా ఉంది.

తము వేరే ఊరెళ్ళిపోయి ఓ దుకాణం పెట్టుకుని బ్రతుకుతారు. పిల్లలిద్దరూ హాయిగా చదువుకుని పెద్దవాళ్ళవుతారు.

వాళ్ళు తండ్రిలాగ మూత్రపిండాల్ని అమ్మి తాగేస్థితిలో ఉండరు.

తల్లిలాగ మూత్రపిండాల్ని అమ్మి వాళ్ళ పిల్లల భవిష్యత్తుకి బాటలు వేసే ప్రశ్నే ఉండదు అనుకుంది ఐలమ్మ.

*




ఎస్.శారద (జనగాం)